సాక్షి పెద్దపల్లి

శనివారం । 27 । జనవరి । 2024



చిన్నారిని ఎత్తుకుంటున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



జెండా వందనం చేస్తున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, డీసీపీ చేతన



పెద్దపల్లిలో జరిగిన గణతంత్ర వేడుకలకు హాజరైన ప్రముఖులు



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

న్యూస్‌రీల్

కోర్టులో జెండావిష్కరణ



జెండాకు వందనం చేస్తున్న జడ్జి శ్రీనివాసరావు

గోదావరిఖనిటౌన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం అదనపు జిల్లా న్యాయస్థానంలో జిల్లా జడ్జి శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్ దుర్వ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ బైక్‌ర్యాలీ



పెద్దపల్లిరూరల్: రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే డిమాండ్‌తో సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శుక్రవారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ము త్యంరావు, నాయకులు సునీల్, విశ్వనాథ్ మా ట్లాడారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాజ్యాంగాన్ని విధ్వంసం చేసేందుకు కుట్రలు పన్నుతోందని విమర్శించారు. నియంతృత్వ పాలనను తిప్పికొట్టేందుకు ప్రజలు కలిసి రావాలని కోరారు. ఈక్రమంలో ఫిబ్రవరి 16న చేపట్టిన పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లెపల్లి అశోక్, రవీందర్, వెంకటస్వామి, ఖాజా, సాగర్, సతీశ్, సందీప్, అన్వేశ్, ఆంజనేయులు, నవీన్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్దపల్లిరూరల్: రాఘవాపూర్‌లో శుక్రవారం సగర సంఘం క్యాలెండర్‌ను సంఘం జిల్లా అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, రాష్ట్ర కోశాధికారి కుమారస్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. నాయకులు మొండయ్య, కొమురయ్య, సదయ్య, కనకయ్య, శ్రీనివాస్, వైకుంఠం, సత్తయ్య, సతీశ్, సదయ్య పాల్గొన్నారు.

30న మల్లన్నస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

ఓదెల(పెద్దపల్లి): ఓదెల శ్రీమల్లికార్జునస్వామి హుండీ ఆదాయాన్ని ఈనెల30న నిర్వహిస్తామని ఆలయ ఈవో సదయ్య, గుడి చైర్మన్ మేకల మల్లేశంయాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఆవరణలో ఈ ప్రక్రియ చేపడతామని, పాలకవర్గసభ్యులు, భక్తులు హాజరు కావాలని వారు కోరారు.

రేపు క్రీడాకారుల ఎంపిక

సుల్తానాబాద్(పెద్దపల్లి): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 28న జిల్లా స్థాయి రగ్బీ సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దేశెట్టి నరేశ్ శుక్రవారం తెలిపారు. క్రీడాకారులు 2010–2011 మధ్య జన్మించిన ఉండాలన్నారు. ఎంపికైనవారు ఫిబ్రవరి 3, 4వ తేదీల్లో భువనగిరి జిల్లాలో నిర్వహించే ఆరో రాష్ట్రస్థాయి రగ్బీ టోర్నమెంట్‌కు హాజరవుతారన్నారు. వివరాల కోసం అంతటి శంకరయ్య 98491 14956, నాగరాజు 98499 71425 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

16న సార్వత్రిక సమ్మె

సుల్తానాబాద్(పెద్దపల్లి): దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న చేపట్టే సార్వత్రిక సమ్మెలో శ్రామిక, కార్మికవర్గం పాల్గొనాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు కోరారు. పూసాల పెద్దమ్మగుడి వద్ద శుక్రవారం నిర్వహించిన రైస్‌మిల్లు గుమస్తాల యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని, కనీస వేతనం నెలకు రూ. 26 వేలుగా నిర్ణయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కోరారు. రైస్‌మిల్లు ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు తాండ్ర అంజయ్య గుమస్తాల సంఘం అధ్యక్షుడు మాతంగి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే లక్ష్యం



గణతంత్ర వేడుకలు తిలకిస్తున్న అతిథులు



విద్యార్థులు, కళాకారులతో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ



వేడుకలకు హాజరైన ప్రతినిధులు

- జిల్లా అభివృద్ధే ధ్యేయం
- సమష్టి కృషితో ప్రజాపాలన అందిస్తున్నాం
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

సాక్షి, పెద్దపల్లి: జిల్లా సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అధికార యంత్రాంగం సమష్టిగా కృషి చేస్తోందని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. ప్రజల వద్దకు పాలన తీసుకెళ్తూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించే దిశగా కలెక్టరేట్‌తోపాటు, డివిజన్, కార్పొరేషన్ల వారీగా ప్రజావాణి నిర్వహిస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన పోలీసులు, మీడియా, అధికారులు అభినందనీయులన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ పోలీసు నుంచి గౌరవం వందనం స్వీకరించారు. జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.

రూ.7.80లక్షల జీరో టికెట్లు

- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు.
- జిల్లాలో ఇప్పటివరకు 7,80,682 మంది మహిళలు జీరో టికెట్లతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేశారని అన్నారు.
- తద్వారా బస్సు ఆక్యుపెన్సీ రేషియో పెరగటంతోపాటు మహిళలు, ఆర్టీసీకి లాభదాయకంగా మారారని తెలిపారు.
- ఆరోగ్య భద్రత కల్పిస్తూ, ఆర్థికఒత్తిడిని తగ్గించడానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ప్రభుత్వం రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచిందని, దీనిద్వారా ఇప్పటివరకు 1,399 మంది లబ్ధిపొందరని అన్నారు
- ప్రజాపాలన ద్వారా ఐదుగ్యారెంటీ పథకాల కోసం 2,40,371 దరఖాస్తులు స్వీకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, ప్రభుత్వ మార్గదర్శకాలు అమలు చేస్తామన్నారు.

లంచ్ అండ్ లెర్న్..

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం, మంచి విద్య అందించేందుకు లంచ్ అండ్ లెర్న్ ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. ప్రతీ బుధవారం ఉన్నతాధికారి ఒక పాఠశాలను విజిట్ చేసి, తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్నారని అన్నారు.

స్థానిక సంస్కృతిని ప్రతిబింబించేలా..

స్థానిక సంస్కృతిని ప్రతిబింబించేలా సమీకృత కలెక్టరేట్‌ను ఆకర్షణీయంగా మార్చుతూనే, ఇందులో పనిచేసే ఉద్యోగుల కోసం క్యాంటీన్, చిన్నపిల్లల కోసం క్రచ్ సెంటర్, లంచ్ రూంలు మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఏర్పాటు చేశామని కలెక్టర్ అన్నారు. సందర్శకుల కోసం జిల్లా సాంస్కృతిక చరిత్రను చాటేలా మ్యూజియం ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని చారిత్రక ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, రామగిరి ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

రూ.19.25కోట్ల రుణాల పంపిణీ

పెద్దపల్లి మహాత్మా జ్యోతిబాపూలే బాలికలు, పాఠశాల విద్యార్థినులు 'పదరా పదరా', ముత్తరం కస్తూర్బా గాంధీ విద్యాలయాల బాలికలు 'ఇండియా వాలే'తోపాటు వివిధ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి కలెక్టర్ స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసపత్రాలు అందజేశారు. 181 స్వశక్తి సంఘాలకు రూ.14.47కోట్లు, మెప్మా ద్వారా మరో 63 స్వశక్తి సంఘాలకు రూ.4.78కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్య, ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానవన శాఖ, పోషణ అభియాన్‌పై ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. జిల్లా జడ్జి డి.హేమంత్ కుమార్, డీసీపీ చేతన, అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యామ్‌ప్రసాద్‌లాల్, ఆర్డీవోలు మధుమోహన్, హనుమా నాయక్, ఏసీపీలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంథనిలో..

మంథని: రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో హనుమా నాయక్, తన కార్యాలయంలో తహసీల్దార్ రాజయ్య, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రమేశ్, మున్సిపాలిటీలో కమిషనర్ మల్లికార్జున్, సింగిల్‌విండో కార్యాలయంలో సీఈవో మామిడాల అశోక్ జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపీపీ కొండ శంకర్, జెడ్పీటీసీ సభ్యురాలు తగరం సుమలత, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం..

గోదావరిఖని: ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతామని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతోపాటు పలుచోట్ల జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు.

యూరియా కొరత తీర్చాం



మాట్లాడుతూన్న సీఈవో అలోక్ సింఘాల్

ఫెర్టిలైజర్‌సిటీ(రామగుండం): తెలంగాణలోని 50శాతం యూరియా ఉత్పత్తి తీర్చిన ఘనత ఆర్ఎఫ్‌సీఎల్‌కే దక్కిందని ప్రాజెక్టు సీఈవో అలోక్ సింఘాల్ అన్నారు. స్థానిక ఆర్ఎఫ్‌సీఎల్‌లో సీఈవో శుక్రవారం త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో ఉత్పత్తి అయిన యూరియాలో 50శాతం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించామని తెలిపారు. తద్వారా రాష్ట్రంలో యూరియా కొరత తీరిందని అన్నారు. తద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి పరుగులు తీస్తోందని చెప్పారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్‌కే ఝా, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



గోదావరిఖని : ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు



జ్యోతినగర్‌లో..



జ్యోతినగర్ : ఆకట్టుకున్న చిన్నారులు..



గోదావరిఖని : బాలికల ప్రదర్శనలు



జ్యోతినగర్ : జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు



పెద్దపల్లిరూరల్ : బీఆర్ఎస్ ఆఫీసులో..



మంథని : ఆర్డీవో ఆఫీసులో..



మంథని : వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ



గోదావరిఖని : జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

ఉత్పత్తి లక్ష్యం సాధిస్తే ఉజ్వల భవిష్యత్



జెండాకు వందనం చేస్తున్న ఆర్జీ–1 జీఎం శ్రీనివాస్



గౌరవవందనం స్వీకరిస్తున్న జీఎం సూర్యనారాయణ



ఉద్యోగులతో జీఎంలు సుధాకర్‌రావు, వెంకటేశ్వర్లు

సింగరేణి జీఎంలు

గోదావరిఖని: రక్షణతో కూడిన లక్ష్యాలు సాధిస్తేనే సింగరేణి సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శుక్రవారం జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు. వార్షిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి ప్రతీఒక్కరు శ్రమించాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. రీజియన్ సేఫ్టీ జీఎం సాంబయ్య, క్వాలిటీ జీఎం కేవీరావు, యూనియన్ నాయకులు అరెల్లి పోశం, మడ్డి ఎల్లయ్య, అధికారులు రాంమోహన్, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, నాగేశ్వర్‌రావు, ఎస్.ధనలక్ష్మీబాయి, కిరణ్‌రాజ్‌కుమార్, మదన్‌మోహన్, శ్రీధర్, అభిలాష్, వీరారెడ్డి, కిరణ్‌బాబు, నరేన్‌చక్రవర్తి పాల్గొన్నారు.

రవాణాపై దృష్టి సారించాలి

సంస్థ పురోభివృద్ధి కోసం ఉత్పత్తి, నాణ్యత, రవాణాపై దృష్టి సారించాలని ఆర్జీ–2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ పేర్కొన్నారు. యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్‌కలాం స్టేడియంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆయన మాట్లాడారు. నిర్దేశితబొగ్గు ఉత్పత్తి సాధనపై దృష్టి పెట్టాలన్నారు. సేవా అధ్యక్షురాలు మాలతి, ఏఐటీయూసీ నాయకుడు జిగురు రవీందర్, ప్రాజెక్టు అధికారి మధుసూదన్, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌వోటూ జీఎం అబ్దుల్‌సలీం పాల్గొన్నారు.

ఆర్జీ–లో..

రామగిరి(రామగుండం): స్థానిక ఆర్జీ–3, రాణీరుద్రమదేవి క్రీడా మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎస్.సుధాకర్‌రావు, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ ఏరియాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవీ రావు, బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్‌సీ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు ఎస్.రాధాకృష్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సేవా అధ్యక్షురాలు ఎస్.అలివేణి, ఏపీఏ జీఎం సతీమణి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందాలి

రామగుండం సీపీ రెమా రాజేశ్వరి



గౌరవ వందనం స్వీకరిస్తున్న రెమా రాజేశ్వరి



జెండా ఎగురవేస్తున్న సీపీ

గోదావరిఖని: పోలీసు సిబ్బంది నిబద్ధత, ధైర్యం, క్రమశిక్షణతో పనిచేసి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి సూచించారు. శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. డీసీపీ నుంచి హోంగార్డు స్థాయి వరకు ఉద్యోగులు గతేడాదిలో ఎదురైన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారని ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలో రామగుండం కమిషనరేట్‌కు మంచిగుర్తింపు తీసుకొవచ్చారన్నారు. భవిష్యత్‌లోనూ ఇలాగే విధులు నిర్వర్తించాలని చెప్పారు. అదేవిధంగా వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. సంఘవిద్రోహశక్తులు, నేరస్తులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని నియంత్రించినప్పుడే సమాజంలో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ రియాజ్ ఉల్‌హాక్, గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏసీపీ వెంకటేశ్వర్లు, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఇసుక లారీ పట్టివేత

సుల్తానాబాద్(పెద్దపల్లి): ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఇసుక లారీని సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీరాంపూర్ రోడ్డు మూలమలుపు వద్ద తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి పట్టుకున్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయానికి తన వాహనంలో వస్తుండగా.. ఎదురుగా వస్తున్న ఇసుక ఓవర్‌లోడ్ లారీ ఢీకొనే ప్రయత్నం చేయగా తహసీల్దార్ డ్రైవర్ చాకచక్యంగా తప్పించాడు. వెంటనే సదరు లారీని ఆపి పోలీసులకు సమాచారం అందించారు. అజాగ్రత్తగా, అతివేగంగా, ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న వాహనంపై చర్య తీసుకోవాలని వారికి సూచించారు.

బాలికపై లైంగికదాడికి యత్నం

సుల్తానాబాద్‌రూరల్(పెద్దపల్లి): సుల్తానాబాద్ పట్టణంలోని ఓ కాలనీకి చెందిన బాలికపై లైంగికదాడికి యత్నించిన వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై విజేందర్ తెలిపారు. పోలీసుల వివరాలు.. గురువారం సాయంత్రం బాలిక పేడ కోసం బయటకు వెళ్లిన సమయంలో మధుకర్ అనే వ్యక్తి లైంగికదాడికి యత్నించడంతో అతడి నుంచి బాధితురాలు తప్పించుకుంది. జరిగిన విషయాన్ని తల్లికి చెప్పగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

డెంగీతో వార్డు సభ్యురాలు మృతి



స్వరూప (ఫైల్)

మానకొండూర్: మండలంలోని శ్రీనివాస్‌నగర్‌కు చెందిన వార్డు సభ్యురాలు అమ్మిగల్ల సరిత (30) గురువారం రాత్రి మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సరిత స్థానిక కస్తూరిబా విద్యాలయంలో కొద్ది రోజులనుంచి వంటపని చేస్తోంది. వారం రోజుల క్రితం తీవ్ర జ్వరం రాగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ తగ్గకపోవడంతో ప్రైవేటు హాస్పిటల్, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

స్వగ్రామానికి యువకుడి మృతదేహం



చెన్నకేశవరెడ్డి (ఫైల్)

రామడుగు(చొప్పదండి): విదేశాల్లో ఉద్యోగం చేసి ఉన్నత స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో లండన్ వెళ్లిన యువకుడు గుండెపోటుకు గురై మృతిచెందిన ఘటన రామడుగు మండలం దత్తోజీపల్లిలో విషాదం నింపింది. వివరాలు.. దత్తోజీపల్లి గ్రామానికి చెందిన గంట్ల రాధ-శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు గంట్ల చెన్నకేశవరెడ్డి (27) మూడేళ్ల క్రితం ఓ కంపెనీలో ఉద్యోగం కోసం లండన్ వెళ్లాడు. మూడునెలల క్రితం స్వగ్రామానికి వచ్చి మళ్లీ వెళ్లాడు. అక్కడ ఉద్యోగం చేస్తుండగా పదిరోజుల క్రితం గుండెపోటుకు గురై మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం మృతదేహం స్వగ్రామానికి చేరగా దహనసంస్కారాలు నిర్వహించారు. చెన్నకేశవరెడ్డి మృతదేహం ఇంటికి చేరుకోగానే కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తుల రోదనలు మిన్నంటాయి.



కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ చేతులమీదుగా ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

ఉత్తములకు ప్రశంస

75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. విధుల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రశంసాపత్రాలు అందజేశారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి



మధుమోహన్, ఆర్డీవో, పెద్దపల్లి; హనుమనాయక్, ఆర్డీవో, మంథని; మాధవి, డీఈవో; ఆదిరెడ్డి, డీపీవో; రౌఫ్‌ఖాన్, జిల్లా సంక్షేమ అధికారి; శ్రీధర్, డీఆర్‌డీవో; శ్రీనివాస్, జెడ్పీ సీఈవో; శ్రీమాల, జిల్లా సహకార అధికారి; చంద్రమౌళి, డీపీవో; అయూబ్‌ఖాన్, డీపీఆర్వో

మెరాజ్ మహమ్మద్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి; శ్రీనివాసులు, ఏడీ ఎస్ఎల్ఆర్; శివయ్య, జిల్లా ఫారెస్ట్ అధికారి; రవీందర్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధక అధికారి; తిరుపతిరావు, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి; శ్రీకాంత్, డీఎం, సీఎస్ పెద్దపల్లి; డి.శ్రీనివాస్, ఏవో కలెక్టరేట్; ప్రకాష్, సీ సెక్షన్ సూపరింటెండెంట్; జె.సునీత, జీ సెక్షన్ సూపరింటెండెంట్; బి.రాజమణి, ఎఫ్.హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్

పుష్పలత, ఈ సెక్షన్ సూపరింటెండెంట్; ఎడ్ల మహేశ్, ఏసీపీ పెద్దపల్లి; తులా శ్రీనివాసరావు, ఏసీపీ గోదావరిఖని; బి.అనిల్, సీఐ పెద్దపల్లి; కె.జగదీశ్, సీఐ సుల్తానాబాద్; ఎస్.ప్రమోద్‌రావు, సీఐ జీడీకే 1టౌన్; ఎస్.వేణుగోపాల్, సీఐ జీడీకే 2టౌన్; బి.జీవన్, ఎస్ఐ ఎన్టీపీసీ; బి.మల్లేశ్, ఎస్ఐ పెద్దపల్లి; ఎస్.శ్రీధర్, ఎస్ఐ పొత్కపల్లి

వెంకటకృష్ణ, ఎస్ఐ జూలపల్లి; అశ్విని, ఎస్ఐ ధర్మారం; శరణ్య, ఎస్ఐ జీడీకే 1టౌన్; రాణివర్మ, ఎస్ఐ మంథని; రాజ్‌కుమార్, తహసీల్దార్ పెద్దపల్లి; జాహెద్‌పాషా, తహసీల్దార్ కాల్వశ్రీరాంపూర్; స్వర్ణ, తహసీల్దార్ ఎలిగేడు; మహ్మద్ బషీరొద్దీన్, తహసీల్దార్, జూలపల్లి; జ్యోతి, తహసీల్దార్ పాలకుర్తి; కుమారస్వామి, తహసీల్దార్ రామగుండం



మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కమాన్‌పూర్; రాజయ్య, తహసీల్దార్ మంథని; రామ్మోహన్‌రావు, తహసీల్దార్ అంతర్గాం; రజిత, తహసీల్దార్ ధర్మారం; రాజేశ్వరి, తహసీల్దార్ ముత్తారం; యాకన్న, తహసీల్దార్ ఓదెల; రాంచందర్, తహసీల్దార్ రామగిరి; రవీందర్, తహసీల్దార్, మంథని ఆర్డీవో ఆఫీస్; వెంకటేశ్, మున్సిపల్ కమిషనర్, పెద్దపల్లి; రవి, సీఐ ఇంటెలిజెన్స్; అంజలి, ఎస్ఏ, ఆర్టీవో రామగుండం; మహేశ్, డీపీఆర్వో ఫొటోగ్రాఫర్

సమన్వయంతో ప్రగతి సాధ్యం



మాట్లాడుతున్న నగర మేయర్ అనిల్‌కుమార్

- రామగుండం నగర మేయర్ అనిల్‌కుమార్

కోల్‌సిటీ(రామగుండం): ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అవసరమైన నిధులు మంజూరు చేయించడానికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ కృషి చేస్తున్నారని నగర మేయర్ బంగి అనిల్‌కుమార్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కమిషనర్ నాగేశ్వర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్‌కుమార్ మాట్లాడారు. కార్పొరేటర్లు బాలరాజ్ కుమార్, నగునూరి సుమలత, జనగామ కవిసరోజ, జంగపల్లి సరోజన, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు, ఎస్ఈఈ చిన్నారావు, అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, ఈఈ సుచరణ్, సూపరింటెండెంట్ మనోహర్ పాల్గొన్నారు. రాజలక్ష్మీ కాలనీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో మేయర్ బంగి అనిల్‌కుమార్ పాల్గొన్నారు. కాలనీవాసులు ఉరగొండ రమేశ్, దబ్బెట శంకర్, కేపీ రాజ్‌కుమార్, గాదె సమ్మయ్య, కొండ్ర శంకర్, పుట్ట చంద్రమౌళి, వేముల రమేశ్, కొమురయ్య, రాజేందర్, మాధవి, రమ, స్వప్న, తిరుమలేశ్వరి, సునీత, రాధ, కవిత, స్వరూప పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి



శేఖర్ (ఫైల్)

కరీంనగర్‌క్రైం: బైక్ అదుపుతప్పి ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. వన్‌టౌన్ పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం చామనపల్లి గ్రామానికి చెందిన బైర శేఖర్(22) తన తల్లితో పాటు విద్యానగర్‌లో నివసిస్తూ కూలీ పనులు చేస్తుంటాడు. ఈ క్రమంలో తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలో పని ఉండడంతో శుక్రవారం ఉదయం సిరిసిల్ల బైపాస్ రోడ్డులో బైక్‌పై వెళ్తున్నాడు. ఐటీ టవర్ మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి అక్కడే ఉన్న విద్యుత్ స్తంభానికి తాకడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శేఖర్ తండ్రి గతంలోనే చనిపోయాడు. ఇద్దరు అక్కలు ఉండగా వారికి వివాహమైంది. చేతికంది వచ్చిన ఒక్కగానొక్క కుమారుడు రోడ్డుప్రమాదంలో మృతిచెందడంతో ఆ తల్లి కన్నీరుమున్నీరుగా రోదించింది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



ఎల్లయ్య (ఫైల్)

ఓదెల(పెద్దపల్లి): పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి కొలనూర్ గ్రామానికి చెందిన యాదవసంఘం నాయకుడు బావు ఎల్లయ్య(75) శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. స్థానికుల వివరాలు.. వికలాంగుడైన ఎల్లయ్య కరీంనగర్‌లో త్రీచక్ర వాహనం కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా చల్మెడ ఆస్పత్రి వద్ద ఎదురుగా వస్తున్న లారీని అదుపుతప్పి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటన స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, మాజీ సర్పంచ్ బొంగోని రాజయ్యగౌడ్, వార్డు సభ్యుడు జీడుల దివాకర్, యాదవ సంఘం నాయకులు జంగం కొమురయ్య సందర్శించారు. బాధిత కుటుంబసభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు.

వ్యాన్ ఢీకొని ఒకరు..

కరీంనగర్‌రూరల్: నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని వెనక నుంచి వ్యాన్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మతిచెందాడు. కరీంనగర్ రూరల్ పోలీసుల వివరాల ప్రకారం.. నగునూర్ గ్రామానికి చెందిన అలకుంట సాయిలు(66) బండ కొట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకు టీ తాగేందుకు ఇంటి నుంచి మెయిన్ రోడ్డు వద్దకు వెళ్తుండగా వెనక నుంచి వ్యాన్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్సపొందుతూ ఒకరి మృతి

జమ్మికుంట(హుజూరాబాద్): బైక్, ట్రాలీ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. గ్రామస్తుల వివరాల ప్రకారం.. మండలంలోని సైదాబాద్ గ్రామానికి చెందిన ముష్కేమల్ల మహేందర్ (42) జమ్మికుంట పట్టణంలో ట్రాన్స్‌పోర్టు హమాలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 16న రాత్రి పని ముగించుకొని బైక్‌పై ఇంటికి వెళ్తుండగా పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్ సమీపంలో గుర్తు తెలియని ట్రాలీ ఢీకొనడంతో తీవ్ర గాయాలైనాయి. స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ప్రైవేటు ఆసుపత్రి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. మృతుడికి భార్య రమ, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గంజాయి పట్టివేత

కరీంనగర్‌క్రైం: ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో రేకుర్తిలో నిర్వహించిన దాడుల్లో గంజాయి పట్టుబడినట్లు సీఐ నాగేశ్వర్‌రావు తెలిపారు. కొత్తపల్లి మండలం రేకుర్తికి చెందిన సమీర్‌బేగ్, షేక్ రిజ్వాన్, రహీమ్‌చావూస్ వద్ద 703 గ్రాముల గంజాయి పట్టుబడగా వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

స్వప్నకాలనీలో చోరీ

- బంగారు ఆభరణాలు, నగదు అపహరణ



పరిశీలిస్తున్న ఏసీపీ మహేశ్

సుల్తానాబాద్‌రూరల్(పెద్దపల్లి): సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి స్వప్నకాలనీలోని ఓ ఇంట్లో దొంగలుపడ్డారు. ఎస్సై విజేందర్, బాధితుల వివరాల ప్రకారం.. స్వప్నకాలనీలో నివాసం ఉంటున్న శోభారాణికి ఇద్దరు కుమారులు. పెద్ద కొడుకు సింగాపూర్, చిన్నకొడుకు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారు. మూడురోజుల క్రితం ఆరోగ్యం బాగాలేక శోభారాణి కరీంనగర్ ఆసుపత్రిలో చేరింది. చికిత్స పొంది శుక్రవారం ఇంటికి వచ్చి చూసేసరికి తాళం పగలకొట్టి ఉంది. బీరువాలోని 27తులాల బంగారు ఆభరణాలు, రూ.38వేల నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఇంటి చుట్టూ సీసీ కెమెరాలు ఉన్నా దొంగలు వాటి రికార్డు తాలూకు డీవీఆర్‌ను సైతం ఎత్తుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఘటన స్థలాన్ని ఏసీపీ ఎడ్ల మహేశ్, సీఐ జగదీశ్ పరిశీలించారు. క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌లతో దర్యాప్తు చేపట్టారు.

ప్రమాదవశాత్తు కెనాల్‌లో పడి వృద్ధుడు మృతి



నర్సింహులు(ఫైల్)

ఎలిగేడు(పెద్దపల్లి): ఓ వృద్ధుడు ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ డీ-86 ప్రధాన కెనాల్‌లో పడి మృతిచెందగా, మృతదేహం ఎలిగేడు మండలం ముప్పిరితోట శివారులో లభ్యమైంది. జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ, మృతుడి కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన మత్స్యకారుడు పారుపల్లి నర్సింహులు(60) గురువారం సాయంత్రం ఎస్సారెస్పీ డీ-86 ప్రధాన కాల్వలో చేపలు పట్టేందుకు వెళ్లి కాలుజారి కెనాల్‌లో పడి కొట్టుకుపోయాడు. అతడికి ఈత వచ్చినా కెనాల్‌లో నీటి ప్రవాహం, ఉధృతికి ఫలితం లేకుండాపోయింది. నర్సింహులు ఇంటికి రాకపోయేసరికి అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు కెనాల్‌లో వెతికినా కనిపించలేదు. శుక్రవారం మృతదేహం ఎలిగేడు మండలం ముప్పిరితోట శివారులో తేలింది. స్థానిక రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో సుల్తానాబాద్ ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య సత్యవతి, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు గురుమూర్తి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మేడారం భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలి

- కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘునాథ్‌రావు



మాట్లాడుతున్న అధికారులు

కరీంనగర్: మేడారం జాతరకు వెళ్లే ప్రయాణికులకు కరీంనగర్ రీజియన్ పరిధిలోని 11 డిపోల్లో ఎలాంటి ఇక్కట్లు లేకుండా చూడాలని కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘునాథ్‌రావు సూచించారు. మేడారం మహాజాతర ఫిబ్రవరి 18 నుంచి 25 వరకు జరుగనున్న నేపథ్యంలో 11 డిపోలకు చెందిన డీఎంలు, మెకానిక్ సూపర్‌వైజర్లతో శుక్రవారం బస్‌స్టేషన్ కాంప్లెక్స్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారులు ఎక్కడికక్కడ సమన్వయంతో ముందుకు సాగాలని దిశానిర్దేశనం చేశారు. వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా రవాణా సౌకర్యం, భక్తులకు విడిది, ఇతరత్రా ఏర్పాట్లపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో ఆర్ఎం సుచరిత, వివిధ విభాగాల అధికారులు సుగుణాకర్, భూపతిరెడ్డి, కె.సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎం.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకముందు ఆర్టీసీ ఈడీ రఘునాథరావు కరీంనగర్ బస్‌స్టేషన్‌లో బస్సులను, ప్రయాణికుల రాకపోకలను పరిశీలించారు.

ఉత్తమ కార్మికులకు సన్మానం



ఆర్జీ-2 ఏరియా ఉత్తమ కార్మికులతో జీఎం సూర్యనారాయణ



ఉత్తమ కార్మికులతో ఆర్జీ-1 జీఎం శ్రీనివాస్

గోదావరిఖని(రామగుండం): విధినిర్వహణలో ప్రతిభ కనబర్చిన ఉత్తమ కార్మికులను శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆర్జీ-1,2 ఏరియాల్లో వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ-2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే ఆలయాలకు కొత్తశోభ

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్




ఆశీర్వచనం పొందుతున్న ఈశ్వర్, మనోహర్‌రెడ్డి

ఓదెల(పెద్దపల్లి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే ఆలయాలు కొత్తశోభ సంతరించుకున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం ఓదెల మల్లికార్జునస్వామిని కొప్పుల, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడ్డ తర్వాత మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో యాదాద్రి, బాసర, ధర్మపురి, కాళేశ్వరం, కొండగట్టు ఆలయాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఓదెల మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేకల మల్లేశంయాదవ్, జెడ్పీటీసీ గంట రాములుయాదవ్, ఎంపీపీలు కునారపు రేణుకదేవి, సంపత్, ఆలయ వైస్‌చైర్మన్ బత్తుల రమేశ్‌బాబు, పాలకవర్గసభ్యులు, ఈవో సదయ్య పాల్గొన్నారు.

అధ్వానంగా గోలివాడ జాతర ప్రాంగణం



జాతర ప్రాంగణంలో చెత్తాచెదారం



దుర్గామాత, వినాయక విగ్రహాల శిథిలాలు

రామగుండం: అంతర్గాం మండలం గోలివాడ గోదావరినది ఒడ్డున మరో ఇరవై రోజుల్లో జరిగే శ్రీసమ్మక్క, సారలమ్మ జాతర ప్రాంగణం అస్తవ్యస్తంగా చెత్తాచెదరంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. నీటి ఒడ్డున కర్మఖండా చేసిన సామగ్రి వ్యర్థాలు, వివిధ రకాల దేవతామూర్తుల చిత్రపటాలు, గాజుపెంకులు, బట్ట పేలుకలు, గోదావరినదిలో నిమజ్జనం చేసిన వందలాది దుర్గామాత, వినాయకుడి ఉత్సవ విగ్రహాలల శిథిలాలతో గోదావరినది దుర్గంధ భరితంగా ఉంది. గోదావరి ఘాట్ మెట్లపై పేరుకుపోయిన బంకమన్ను తిన్నెలు, పిచ్చిమొక్కలు తదితర వస్తువులతో ఆనవాళ్లు కోల్పోయింది. దీనిపై జాతర కమిటీ సత్వరమే చర్యలు చేపట్టి గోదావరినది పవిత్రతను కాపాడుతూ జాతరకు వచ్చే భక్తులు నది పరివాహక ప్రాంతంపై మక్కువ పెంచుకునేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉండగా గోదావరినది ఇసుకలోనే సమ్మక్క జాతరకు వచ్చే భక్తులు గుడారాలు ఏర్పాటు చేసుకొని రెండు రోజులు గోదావరిలో పుణ్యస్నానాలు చేసి అడవితల్లుల దర్శనం చేసుకొని తిరుగుపయనమవడం ఆనవాయితీగా వస్తుంది.